సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
www.aksharamtelugudaily.com
అనుబంధ సంచిక
సోమవారం, 20 నవంబర్ 2023 పేజీలు : 10

## భద్రాచలం రోడ్ షోలో
# కేటీఆర్ కామెంట్స్

- మేం రామ భక్తులం నా పేరే తారక రాముడు
- మేం ఏమి రామయ్యను తక్కువ చేసి చూడము
- తెల్లంని గెలిపించి అప్పుడు రామయ్యను దర్శించుకుంట
- భద్రాద్రి రామాలయాన్ని మరో యాదాద్రి చేసి చూపిస్తా
- భద్రాచల ప్రజలకు వరదనుండి శాశ్వత పరిష్కారంకి బాటలు వేస్త

2లో



## గూడెంలో కేటీఆర్ రోడ్ షో
# సూపర్ సక్సెస్

- భారీగా రోడ్ షో కు చేరుకున్న జనం, జన సంద్రమైన కొత్తగూడెం ప్రధాన రహదారులు
- సింగరేణి సంస్థను మింగేయాలని నరేంద్రమోదీ చూస్తున్నారు
- కొత్తగూడెం కు విమానాశ్రయం తీసుకురావాలని ప్రయత్నిస్తే మోడీ అడ్డుకున్నారు
- అంబసత్రం భూములకు, మిగిలిన పోడు భూములకు పట్టాలు ఇస్తాం
- కార్యకర్తలు జోష్ చూస్తుంటే మళ్ళీ వనమా గెలుపు ఖాయం అనిపిస్తుంది మంత్రి : కేటీఆర్
- అత్యంత సీనియర్ నేత, అనుభవజ్ఞులైన వనమా వెంకటేశ్వరరావును గెలిపించుకోవాలి
- కారు గుర్తు పై ఓటు వేసి వనమా ను గెలిపించాలి, ప్రతి ఒక్కరు వనమా గెలుపు కోసం కృషి చేయాలి

2లో




*అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ రోడ్ షో సూపర్ సక్సెస్‌గా సాగింది .*

ఇల్లందు నుండి హెలికాప్టర్ ద్వారా వచ్చిన కేటీఆర్ లక్ష్మీదేవి పల్లి నుండి రోడ్డు ద్వారా కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్లో బిఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , ఎంపీ నామ తో కలిసి రోడ్డు షోలో పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎవరి చేతుల్లో పెట్టాలో, మన తలరాతలు ఎలా మార్చుకోవాలో తేల్చుకునే ఎన్నికలు అని ఉద్బోధించారు. అత్యంత సీనియర్ నేత, అనుభవజ్ఞులైన వనమా వెంకటేశ్వర రావు కేసీఆర్ నాయకత్వం కోరుతున్నారు అంటే ప్రజలు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఢిల్లీ మెడలు వంచిన పోరాటంలో అగ్రభాగంలో ఉన్న ప్రాంతం కొత్తగూడెం సింగరేణి ప్రాంతం అని కొనియాడారు.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్

## సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే
# బంగారు తెలంగాణ సాధ్యం



- రాబోయే ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టండి
- సింగరేణి కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన నీరు సరఫరా అయ్యే విధంగా కృషి చేస్తా
- రామగుండంలో అనేక పరిశ్రమల స్థాపనకు కృషి
- మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోండి
- రామగుండం శాసనసభ్యులు,బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటుందని రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.ఆదివారం స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఎమ్మెల్యే చందర్ వాకర్స్ ను,క్రీడాకారులను కలిసి ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక స్టేడియం లోని సౌకర్యాల కల్పనకు సింగరేణి అధికారులతో మాట్లాడానని,టెండర్ ప్రాసెస్ లో ఉన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.8వ కాలనీ స్టేడియంలో ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు.స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో క్రికెట్ క్రీడాకారుల నెట్ ప్రాక్టీస్ కోసం సంబంధిత నెట్టు ను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.పార్కులను,జిమ్ములను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిగతా2 లో..



- తెచ్చుకున్న తెలంగాణలో భోగాన్ని అనుభవిస్తున్న కేసీఆర్ కుటుంబం...
- తెలంగాణ ప్రజలను మోసం చేసి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారు..
- మీరందరూ బచ్చాగాళ్లు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150 సంవత్సరాలు..
- బీఆర్ఎస్‌కు, బిజెపికి ఉన్న లాలూచి ఏంటి
- ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే యాదవులకు కట్టిన డబ్బులకు గొర్రెలు అందిస్తాం..
- ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో

## నిరంకుశ పాలనకు
# ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధం

# "గూడెంలో కేటీఆర్ రోడ్ షో సూపర్ సక్సెస్"



(మొదటి పేజీ తరువాయి)

అంత చరిత్ర ఉన్న సింగరేణి ను మింగేయాలని నరేంద్రమోదీ చూస్తున్నారని, సింగరేణిను కాపాడుకోవాలి అంటే కేవలం గులాబీ జెండా వల్లే అవుతుందని సింగరేణి కార్మికులు గ్రహించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ సర్కార్ వచ్చాక రాష్ట్రంలో సాగు నీరు, తాగు నీరు వృద్ధి చెంది రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. వనమా వెంకటేశ్వరరావు గెలిస్తే నియోజకవర్గ పరిధిలో సంక్షేమ పథకాలు ఆగవని, ఇంకా అనేక పథకాలు వస్తాయని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన మేము త్వరలోనే అంబసత్రం భూములకు, మిగిలిన పోడు భూములకు పట్టాలు ఇస్తాం అని అన్నారు. 1/70 చట్టం వల్ల ఉన్న కొన్ని ఇబ్బందులను పరిష్కరించడానికి త్వరలోనే ప్రయత్నం చేస్తామని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఇంటింటికి అమలు చేస్తున్న ఘనత కెసిఆర్ దేనన్నారు. మూడోసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రు. 3000 రూపాయలను అందిస్తామన్నారు. రు. 400 ఉన్న గ్యాస్ ధరను మోడీ 1200 పెంచాడని రు. 800లను కెసిఆర్ భరించి రు. 400లకే గ్యాస్ నందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న కెసిఆర్ తోనే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బిసి బందు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని యధావిధిగా సాగాలంటే రాష్ట్రంలో కేసీఆర్ తో పాటు గూడెంలో వనమాను గెలిపించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం కు విమానాశ్రయం తీసుకురావాలని ప్రయత్నిస్తే మోడీ అడ్డుకున్నారని అన్నారు. కార్యకర్తలు జోష్ చూస్తుంటే మళ్ళీ వనమా గెలుపు ఖాయం అనిపిస్తుంది అన్నారు. సింగరేణి బ్రతకాలంటే, కేసీఆర్ రావాలి , కేసీఆర్ రావాలి అంటే వనమా గెలిచి తీరాలని దాని కోసం పార్టీలోకి కొత్తగా వచ్చినవారు, పాత వారు ప్రతి ఒక్కరు వనమా గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కేటీఆర్ ను భారీ గజ మాలతో బీఆర్ఎస్ శ్రేణులు సత్కరించారు. ఈ కార్యక్రమములో ఎంపీ నామా నాగేశ్వరరావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర ,బి. అర్. యస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ,జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్ర శేకర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , టిబిజికెఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం. డి. రజాక్ అన్ని వార్డుల మున్సిపల్ కౌన్సలర్స్, ఎంపిపి లు, ఎంపిటిసి లు, సర్పంచులు ,బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

**కేటీఆర్ రోడ్ షో తో బీఆర్ఎస్ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం..**

కేటీఆర్ రోడ్ షో సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం పెంపొందింది. కొత్తగూడెం నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్‌షో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఉంటుందని పేర్కొనగా ఒంటి గంట నుంచే రోడ్‌షో ప్రాంతానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సామాన్య ప్రజలు అధిక సంఖ్యలో రావడం ప్రారంభమైంది. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు నేతృత్వంలో నియోజకవర్గంలోని పాల్వంచ , లక్ష్మీదేవిపల్లి , కొత్తగూడెం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల నుంచి భారీ జన సమీ కరణ చేపట్టారు. ప్రతి గ్రామం, గిరిజన తండాలు ,సింగరేణి కార్మిక సంఘాల నుంచి స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో కేటీఆర్ రోడ్‌షోకు జనం తరలివచ్చారు. మహిళలు సైతం పెద్ద సంఖ్యలో రోడ్ షోకు హాజరవడం గమనార్హం. ఈ రోడ్డు షో తర్వాత వనమా గెలుపు ఖాయం అనే టాక్ రాజకీయ విశ్లేషకుల నుంచి సామాన్య ప్రజల దాకా వ్యక్తం అవుతోంది.

# భద్రాచలం రోడ్ షోలో కేటీఆర్ కామెంట్స్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /అక్షరం న్యూస్ :** భద్రాచలం వచ్చినప్పుడు కచ్చితంగా రాముడి పాదాలకి నమస్కరించాలని అనుకున్నాను. అధికారుల విజ్ఞప్తి మేరకు ఆలయానికి వెళ్లలేదు. కానీ మరొక పది రోజుల తర్వాత భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి వారం రోజులు ప్రశాంతంగా రాముని దర్శించుకుంటానని మాట ఇస్తున్నాను. ఎల్ల క్రితం భద్రాచలంలో కరెంటు పరిస్థితి ఎలా ఉంది ఇప్పుడు మన కేసీఆర్ పాలన తర్వాత ఎలా ఉంది.. ఇక్కడ జరుగుతున్న అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ముందే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో మరోసారి రాబోయేది మన ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏవైనాప్పటికీ మీరు మాకు అవకాశం ఇవ్వలేదు కానీ ఈసారి మాత్రం ఖచ్చితంగా గులాబీ వనంలో కచ్చితంగా భద్రాచలం చేరాలి కారు గుర్తు అభ్యర్థి గెలవాలి. భద్రాచలం వరదలకు త్వరలో శాశ్వత పరిష్కారం కనుక్కుంటాం గత రెండు పర్యాయాలు మా ఎమ్మెల్యే అభ్యర్థి గెలవలేదు దానివల్ల కొంత గ్యాప్ వచ్చింది ఈసారి మా అభ్యర్థిని గెలిపించండి వరదల ముంపు నుంచి శాశ్వత పరిష్కారం చూపిస్తాం. నా పేరే తారక రామారావు మాకు రాముడు మీద భక్తి లేకుండా ఎలా ఉంటుంది యాదాద్రి కంటే గొప్పగా భద్రాచలం రామాయణం అభివృద్ధి చేస్తాం. గత రెండు పర్యాయాలు మా అభివృద్ధిగా గెలిపించక పోయినప్పటికీ కొన్ని కార్యక్రమాలు చేశాం ఈసారి పూర్తిస్థాయిలో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం. ఒక్క ఛాన్స్ ఇవ్వమని కాంగ్రెస్ పార్టీ అడుగుతుంది కానీ ఇప్పటివరకు 11 ఛాన్స్ లు ఇచ్చారు కానీ ప్రసన్నాసులు దగుల్బాజీలు ఏమి అభివృద్ధి చేశారు మళ్లీ అటువంటి పొరపాటు చేయవద్దు. ఖమ్మం జిల్లాలో కొంతమంది డబ్బు సమస్యలతో వస్తున్నారు అటువంటి వాళ్ళ మాటలు నమ్మవద్దు. డబ్బులకి అమ్ముడుపోమని మీరు నిరూపించుకోవాలి అంటే కచ్చితంగా గులాబీ అభ్యర్థిని గెలిపించుకోవాలి. వెంకట్రావును గెలిపిస్తే ప్రతిమండలంలో ఓల్డ్ స్టోరేజ్ నిర్మిస్తాం. వెంకటాపురం మండలంలో జూనియర్ కాలేజీలు నేను నిర్మిస్తాను. భద్రాచలం గ్రామపం చాయతీని మూడు పంచాయతీలు విభజించారు మీరేం కోరితే అదే చేస్తాను మీ మాట కాదని మేము ఏమీ చేయము మాకు ఎటువంటి భేషజం లేదు..దేవుడి గుడిలో కూడా మొక్కిన తర్వాతే ప్రసాదం పెడతారు అలాగే మాకు ఓటేయండి అప్పుడు మీకు కావాల్సినవన్నీ మేము ఏర్పాటు చేస్తాం కత్తి ఒకడికి ఇచ్చి యుద్ధం మమ్మల్ని చేయమంటే ఎలా.. కాంగ్రెస్కు ఓట్లు వేసి మమ్మల్ని అభివృద్ధి చేయమంటే ఎలా అత్తలకు ఆసరా పెన్షన్లు ఇస్తున్నాం అలాగే కోడళ్ళకి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద నెలకి మూడు వేల రూపాయలు ఇస్తాము అలాగే ఆసరా పెన్షన్ 5000 రూపాయలకు పెంచుతున్నాం. ఈసారి గెలిచిన తర్వాత రైతుబంధును కూడా 10000 నుంచి 15000 పెంచుతాం. తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తాం. ఇప్పటివరకు రైతు కుటుంబాలకు మాత్రమే ఇచ్చిన రైతు బీమాను ఇకనుంచి తెల్ల కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు జీవిత బీమాను అందజేస్తాం. ముళ్ళ చెట్టుకు నీరు పోస్తే పువ్వులు వస్తాయా, గాడిదకు గడ్డి వేసి ఆవుని పాలు పిండితే ఎలా అందుకని కారు గుర్తు అభ్యర్థి తెల్లం వెంకట్రావు ను గెలిపించాలి.

## నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధం

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 19 (అక్షరంన్యూస్):** కూసుమంచి : నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధమని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, రాజుపేట, రాజుపేట బజార్,తాళ్లగడ్డ తండా, ఈశ్వరామాదారం, మద్దివారిగూడెం,మందడి నరసయ్య గూడెం, మంగలి తండా, బికారి తండా, భగత్ వీడు, సోమ్లా తండా, సీతల తండా, పాలేరు, భోజ్య తండా, నాన్ తండా గ్రామాల్లో పొంగులేటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో బోగాన్ని అనుభవిస్తుంది కెసిఆర్ కుటుంబమని, రాష్టాన్ని, ప్రజల సొమ్ముని దోచుకొమని ఇవ్వలేదు కెసిఆర్ కి అన్నారు. మీరందరు బచ్చాగాళ్ళు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150సంవత్సరాలు అవన్నీ మర్చిపోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్తాయి మీది కాదని విమర్శించారు. కట్టక కట్టక ఒక ప్రాజెక్ట్ కడితే ఒకటి క్రుంగిపోయింది, మరొకటి నెర్రెలు ఇచ్చింది,ఎందుకు కెసిఆర్ ను కేంద్రం అరెస్ట్ చేయలేదు, బీఆర్ఎస్ కు బిజెపికి ఉన్న లాలూచి ఏంటి లక్ష కోట్లల్లో మీకు వాటా ఇచ్చారా? అని ప్రశ్నించారు. మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని,ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో యాదవ సోదరులు అప్పులు తెచ్చి డీడీలు కట్టిన యాదవులకు ఇంతవరకు గొర్రెలు పంపిణీ చేయలేదని,43వేల రూపాయల డీడీలు రెండు సంవత్సరాల క్రితం కట్టి మోసపోయిన నా యాదవ సోదరులందరికి మొదటిపనిగా వీళ్ళ ముక్కు పిండి,కట్టిన డబ్బులకు గొర్రెలు అందజేయడం జరుగుతుందని మీ శీనన్నగా భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ 500 కె ఇస్తామని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లొనే భర్తీ చేస్తామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని మాయమాటలు నమ్మి కలవకుండా చంద్రశేఖర్ రావుకు రెండుసార్లు అధికారం ఇచ్చారు కానీ దళిత బంధు దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లాంటి వాగ్దానాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన కేసీఆర్ వాటిని నిరబెట్టుకోలేదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో మాత్రం ఆరు రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి తప్ప యువతకు ఒక్క ఉద్యోగం రాలేదని, యువతని రైతులను మహిళలను గిరిజలను మోసం చేశారని, కెసిఆర్ మోసం చేయనివారు ఎవరు లేరని, తెలంగాణ ప్రజలను మోసం చేసి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారని తెలిపారు. సిపిఐ పార్టీకూడా 119 నియోజకవర్గాల్లో మాకు మద్దతిస్తుందని ,షర్మిల స్వచ్ఛందంగా కేసీఆర్ పాలన రావద్దని కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని షర్మిల కు కాంగ్రెస్ పార్టీ తరపున తన తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ శ్రీనన్న గుర్తు హస్తం గుర్తు పై ఓటేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ఆయన వెంట పీసీసీ నాయకులు రాయల నాగేశ్వరావు, జిల్లా నాయకురాలు స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీపీఐ నాయకులు మల్లేష్ కూసుమంచి ఎంపీటీసి మాదాసు ఉపేందర్ రావు, ఈశ్వరమాదారం సర్పంచ్ ఎర్రబోలు సూర్యానారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మంకేనా వాసు,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి,జూకూరి గోపాల్ రావు,యడవల్లి ముత్తయ్య,పిర్యానాయక్ హాఫీజ్ వుద్దీన్,అంజి రెడ్డి,వీరారెడ్డి కందుల కృష్ణా, మోదుగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే బంగారు తెలంగాణ సాధ్యం







(మొదటి పేజీ తరువాయి)

జనవరి నుంచి స్టేడియం ప్రాంగణంలో షుగర్ వైద్య పరీక్షను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రామగుండం నియోజకవర్గం నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం 500 కోట్లతో మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్య మైన జీవితాన్ని గడపాలని ఆయన కోరారు. 10 ఏళ్ల కాలం లో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా చేశారని,రాబోయేఎన్నికల్లో మరొకసారి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతారని ఆయన అన్నారు. రామగుండం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల తో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు ఆయన చెప్పారు.రాబోయే కాలంలో గోదావరి నదిలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రామగుండంలోని యువతకు ఉపాధి కల్పన కోసం నిరుద్యోగ నిర్మూలన కోసం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండుసార్లు జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రామగుండంలో అనేక పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని ఆయన అన్నారు.భవిష్యత్తులో రామగుండం ఇండస్ట్రియల్ కారిడార్ గా నిలుస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ఒక ఉద్యమకారునిగా నన్ను గుర్తించి ప్రజలందరూ ఒక తాటిపైకి వచ్చి నన్ను గెలిపించారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ప్రజలందరూ తనతో కలిసి రావాలని ఆయన కోరారు.రామగుండంలో జరిగిన అభివృద్ధిని చూసి తనను గెలిపించాలని ఎమ్మెల్యే చందర్ అభ్యర్థించారు.నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మద్దతుగా ఉండి,కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే వెంట నాయకులు పిటి స్వామి,కౌటం బాబు,మెతుకు దేవరాజ్, బెండే నాగ భూషణ్ గౌడ్,డాక్టర్ శ్రీహరి,తోకల రమేష్,అక్షర మల్లేష్, కొర్రి ఓదెలు,అనుముల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

- బిఆర్ఎస్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్





**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 19 అక్షరం న్యూస్:** ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకొస్తూ అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో బిఆర్ఎస్ శ్రేణులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మూడోసారి ముచ్చటగా దాసరి మనోహర్ రెడ్డి మళ్లీ ఎమ్మెల్యే గెలవాలని కోరారు. అనంతరం ఎస్సీ కాలనీలో ప్రతి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి విజయానికి ఆకాంక్షిస్తూ మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలు మేనిఫెస్టోనీ వివరిస్తూ ప్రజలకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తుండ్ల రాజయ్య,ఎండి ఖజీర్, బంగారి అనిల్, బుర్రి కుమార్, కిరణ్, గోపి, రాజేష్,బర్ల తిరుపతి, దుస్స కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తున్నాం

- కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 19 అక్షరం న్యూస్:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం సిద్ధ రామయ్య ఆద్వర్యంలో పక్కాగా అమలు చేస్తున్నామని కర్ణాటక కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్సీ నాగరాజు స్పష్టం చేశారు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు తెలంగాణలో బీఆర్ఎస్ ఇతర రాజకీయ పార్టీలు కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడం లేదని చేస్తున్న దుష్ప్రచారాలను ఆయన ఖండించారు కర్ణాటకలో రోల్ మోడల్ గా పథకాలు అమలు చేస్తూ ప్రజల మనస్సులు గెలుచుకున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు తమ రాష్ట్రానికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలే వివరిస్తారని తెలిపారు అక్కడి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను తెలంగాణకు తరలించి కాంగ్రెస్ పై అబద్ద ప్రచారాలు చేయడం దుర్మార్గమన్నారు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని 6 గ్యారంటీలతో పాటు మేనిఫెస్టో అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో యాదవ సంఘం నాయకులు తమ్మడబోయిన ఓదెలు యాదవ్ సందనవేన రాజేందర్ యాదవ్ గుండెటి ఐలయ్య యాదవ్ కొమ్ము సంపత్ యాదవ్ మారం మల్లేష్ యాదవ్ రాజం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్‌ను గద్దె దించాలి

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తోడుదొంగలే.
- కాంగ్రెస్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి శ్రీనివాస్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 19 అక్షరం న్యూస్:** తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని గద్దె దించి బంగాళా ఖాతంలో పడేసి ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని ఏఐసీసీ పెద్దపల్లి పార్లమెంట్ మీడియా ఇంచార్జి కల్వల శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం నిర్మాణం పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు దోపిడీ చేసిందని, ప్రాజెక్టుకు మనుగడ లేదని కేంద్ర డ్యామ్ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అందర్నీ అరెస్టు చేసిన బిజెపి ప్రభుత్వం కేసీఆర్ కూతురు కవితను అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. లిక్కర్ కుంభ కోణంలో కవిత అరెస్టు కాకుండా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను కేసీఆర్ మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళిత ముఖ్యమంత్రి హామీ లను తుంగలో తొక్కి దళితులకు కేసిఆర్ తీరని అన్యాయం చేశాడని మండిపడ్డారు. దళితబంధు పేరుతో కొత్త నాటకానికి తెరలేపి దళితులను మోసం చేశాడని ధ్వజమెత్తారు. దళితులను కాకుండా గిరిజనులను కూడా మోసం చేశాడని పోడు భూముల పట్టాలు ఇస్తామని చెప్పి అటవీ భూములను స్వాధీనం చేసుకుని వారి హక్కులను కాలరాసి గిరిజనులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన వారిపై కేసులు నమోదు చేయించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఎస్ కె అక్బర్ అలీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మోటం రవీందర్, బొంపల్లి ఎంపీటీసీ ఎడెల్లి శంకరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఓర్రే అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం



- భారీగా చేరుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 19 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది పెద్దపల్లి పట్టణానికి చెందిన రెండొవ వార్డుకి చెందిన పస్తం జంపయ్య వారితో పాటు 400 మంది యువకులు మహిళలు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు మరియు 8,7 వ వార్డుల నుండి పలువురు మహిళలు అలాగే సుల్తానాబాద్ పట్టణం పూసలకి చెందిన యువకులు ఎలిగేడు మండలం ఎలిగేడు గ్రామస్తులు రాములపల్లి ఉపసర్పంచ్ సిద్దితిరుపతితో పాటు పలువురు ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మందల జనార్దన్ రెడ్డి లాలపల్లి గ్రామస్తులు కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామానికి చెందిన జై బీమ్ యూత్ సభ్యులు తారుపల్లి గ్రామస్తులు మరియు ఓదెల మండలం ఓదెల గ్రామానికి చెందిన హమాలీ సంఘం సోదరులు పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామస్తులు హనుమంతుని పేట గ్రామస్తులు 100 మంది పైగా కాంగ్రెస్ పార్టీలో పెద్దపల్లి పట్టణంలోని విజయరమణారావు నివాసంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం విజయరమణారావు గెలుపు ఖాయమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 19 అక్షరం న్యూస్:** కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. వీరికి చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం నుండి, కొంతం రాజేందర్, అల్లం వెంకటేష్, మద్దుల వేణు, కొంతం శ్రీకాంత్, మెట్టు లక్ష్మణ్, ఆపరాధపు పవన్, చొప్పరి శీను, కారుపాకల నరేష్, బిన్ను కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, ఎనగంటి రవి, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, కలువల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజ్‌లు



**- కొలిపాక నర్సయ్య కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో 300మంది ముదిరాజ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు**

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు**

**- ఏకపక్షంగా కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలని ముదిరాజ్ లకు కొలిపాక శ్రీనివాస్ పిలుపు**

**పెద్దపల్లి టౌన్ నవంబర్19 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలో ఆదివారం రోజున పెద్దపల్లిజిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన మత్స్యశాఖ డైరెక్టర్ లు మత్స్యశాఖ గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు సోదరులు కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు తెలుపుతూ పెద్దపల్లిజిల్లా మాత్యశాఖ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సోదరులు 300 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారందరికీ కొలిపాక శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య పెద్దపల్లి మున్సిపల్ 18వార్డు కౌన్సిలర్ కొలిపాక చిరంజీవి కొలిపాక సంపత్ జిల్లా డైరెక్టర్లు స్వామి సబ్బు మల్లయ్య శ్రీనివాస్ రమేష్ కొమురన్న సంపత్ మల్లేష్ ఈర్ల శ్రీను రఘు పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముదిరాజ్ సంఘం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## 23న పెద్దపల్లికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి

**- సభ ప్రాంగణాన్ని పరిశీలించిన బీఎస్పీ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్, బీఎస్పీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 19 అక్షరం న్యూస్:** సభ ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం రాష్ట్ర చీఫ్ కో – ఆర్డినేటర్ మంద ప్రభాకర్ గారు మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపి పార్టీలు ప్రజా వ్యతిరేక పార్టీలని ఆరోపించారు, అధికారంలోకి వచ్చిన ప్రతి రాజకీయ పార్టీ వాళ్ళ సామాజిక వర్గాలనే మేలు చేసుకున్నారే తప్ప బహుజనులకు ఏ పార్టీ కూడా ఇప్పటివరకు న్యాయం చేయలేదని అన్నారు బహుజన సమాజాన్ని మేల్కొల్పి తెలంగాణలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించడం కోసమే బెహెన్ కుమారి మాయావతి గారు బీఎస్పి జాతీయఅధ్యక్షురాలు పెద్దపల్లికి వస్తున్నట్లు తెలిపారు. అనంతరం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష మాట్లాడుతూ ఎందరో మహనీయులు కలలు కన్నా బహుజన రాజ్యాన్ని ఈ అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బహుజన రాజ్యం చూడబోతున్నామన్నారు, ఈనెల 23 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయవలసింది గా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య, రాష్ట్ర కార్యదర్శి దేవునురి సంపత్, జిల్లా ఇంచార్జ్ మొలుమురి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, పట్టణ అధ్యక్షులు రామిళ్ల శారద, పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి మండల జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు బొంకూరి సురేందర్ సన్నీ, మాజీ కౌన్సిలర్ మరిపల్లి సతీష్, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# తనిఖీలలో జప్తు చేసిన రూ.1,17,46,860 విడుదల

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ –19 అక్షరం న్యూస్:బి**

తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 59 లక్షల 46 వేల 860 రూపాయల్లో, కోటి 17 లక్షల 46 వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు కోటి 59 లక్షల 46 వేల 860 రూపాయలు నగదు జప్తు చేసి , సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ , కోటి 17 లక్షల 46 వేల 860 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 42 లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జరిగిన తనిఖీల్లో ఇప్పటి వరకు 38 లక్షల 52 వేల 525 రూపాయల విలువ చేసే అభరణాలు, మొబైల్ ఫోన్లు ,స్పీకర్లు, వాల్ క్లాక్లు, 4.6 కేజిల గాంజా, 2 మోటార్ సైకిల్స్ మొదలగు వస్తువులను సీజ్ చేయడం జరిగిందని, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి 34 లక్షల 4 వేల 664 రూపాయల విలువ గల అభరణాలు, మొబైల్ ఫోన్లు, స్పీకర్లు మొదలగు వస్తువులను విడుదల చేయడం జరిగిందని అన్నారు. లక్షా పదిహేను వందల రూపాయల విలువ గల 4.6 కేజిల గాంజా, 2 మోటార్ సైకిళ్ళు, 3 మొబైల్ ఫోన్లకు సంబంధించి గోదావరిఖని పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ ఫైల్ చేశారని, లక్షా 50 వేల రూపాయల విలువగల 30 డీజే బాక్సులు పై కాటారం పోలీసులు కేసు నమోదు చేశారని, లక్షా 96 వేల 361 రూపాయల విలువ గల 5368 వాల్ క్లాక్ ల పై మంథని పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 156 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1409 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ కు గట్టి ఎదురుదెబ్బ

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన జై భీమ్ యూత్ సభ్యులు**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 19 అక్షరం న్యూస్:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం పరిధిలోని ఉషన్నపల్లె గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ సభ్యులు జీడి హరీష్, బండారి ప్రశాంత్, జీడి మధు, జీడి ప్రశాంత్, జీడి సాయికుమార్, జీడి అరవింద్, జీడి అనిల్, బండారి రజినీకాంత్, జీడి నరేష్, బండారి రజినీకాంత్ బండారి శ్రీధర్ బండారి శివకుమార్ బండారి ప్రశాంత్ బండారి శీను బండారి రవిచందర్ శనిగారపు రజినీకాంత్ చెంచర్ల రాకేష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా టీపీసీసీ ఉపాధ్యక్షులు పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని జై భీమ్ యూత్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, నోముల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## యాదవ కురుమలు కేసీఆర్ మాయమాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దు..

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్ దొడ్డ నగేష్ యాదవ్...**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 19( అక్షరంన్యూస్):** తెలంగాణ ఏర్పడిన తర్వాత యాదవ కురుమలను కోటీశ్వరులను చేస్తానని, కార్పొరేషన్ విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదలు ఇస్తామని, గొర్రెలకు షెడ్లు నిర్మిస్తామని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఆరు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి గొర్రెల యూనిట్లు అందజేస్తామని, గత ఎన్నికలలో పలు రకాల వాగ్దానాలు చేసి, ఏ ఒక్కటి నెరవేర్చక డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇస్తామని మాయమాటలతో మోసం చేసిన కెసిఆర్ ని మళ్లీ నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఈనెల 22న ఖమ్మం లో ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగే యాదవ కురుమ ఖమ్మం నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం కు కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ఏరియాలో కొత్తగూడెంలో, పుట్టకోట, గ్రామాలలోయాదవ ప్రముఖుల సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షల మంది యాదవులు కురుమలు ఉన్నారని, రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలపడితే ఎక్కడ ఏకమవుతారో ఎక్కడ తిరుగుబాటు చేస్తారో అనే భయం చేత అభివృద్ధి కాకుండా మీరు గొర్రెలు మాత్రమే కాయాలి, మేము అధికారంలో ఉంటాము అనే అహంభావంతో, నిరంకుశత్వం తో ఉన్న కేసీఆర్ మాయమాటలు నమ్మవద్దని మోసపోవద్దని తెలిపారు. యాదవ కురుమల తో పాటు బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డ నగేష్ ,మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, చెవుల శ్రీనివాస్ ముక్కిరి నగేష్, నూకల గోపి, సంతోష్ యాదవ్, వడ్డెపూడి మల్లేశ్వరరావు జంగాల నాగేశ్వరరావు, పల్లి పోయిన పుల్లారావు పగడాల సత్యనారాయణ రామన వెంకన్న, ఎర్రగడ్డ లక్ష్మయ్య, ఉపేందర్ యాదవ్, నాగరాజు యాదవ్ మెరుగుల తిరుపతిరావు, మరియు యాదవ సంఘం నాయకులు యాదవ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నడక ఎంతో మేలు

- డాక్టరు ఐల రమేశ్
- వాకర్స్ కు టీ. షర్టుల అందజేత



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 19, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణం లోని స్కూల్ ఆఫ్ వాకర్స్ ముఖ్య సభ్యులు , పట్టణ సమాజ సేవకులు డాక్టర్ ఆయిల రమేశ్ సుల్తానాబాద్ కాలేజీ గ్రౌండ్ వాకార్స్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన టి.షర్ట్ లను ఆధివారం రోజు పంపిణీ చేశారు, ఈ సంధర్భంగా డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ నడక ఆరోగ్యానికి ఎంతో మంచిదని, అన్నీ వయసుల వారు ప్రతి రోజు కొంత సేపు నడవాలని సూచించారు. కాలేజీ గ్రౌండ్ లో వాకింగ్ కు వస్తున్న వాకర్స్ ను ప్రోత్సహించడానికి టి.షర్ట్ లు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ క్రీడా కారులు, ముస్తఫా, రిటైర్డ్ అధ్యపకులు ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి, మంద శ్రీనివాస్,ఎనగందుల ఎల్లా రెడ్డి, పాత్రికేయులు, న్యాతరి శ్రీనివాస్, సుమన్, మంతని రమేశ్, తో పాటు వాకర్స్ కామని వెంకన్న, స్వామి, మల్లి కార్జున్, కాలువల వెంకటేష్,రాం చంద్రం, మద్దెల కొమురయ్య, సోడా శ్రీనివాస్,నవీన్,విజయ కుమార్, శ్రీనివాస్,రాధా కృష్ణ, మహేందర్, రవీందర్, ప్రవీణ్, లింగమూర్తి, నిట్టూరి శ్రీనివాస్, నందిని శ్రీనివాస్, కలగూర విజయ కుమార్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తో కనెక్ట్ అవుతున్న పోలీసులు

- వారధిగా పని చేస్తున్న అవగాహన కార్య క్రమాలు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),నవంబరు 19, అక్షరం న్యూస్:** పై అధికారుల ఆదేశాలతో సి.పి.రెమా రాజేశ్వరి సూచనల మేరకు సుల్తానాబాద్ సి.ఐ కర్రే జగదీష్ ఆద్వర్యం లో మండలం లోని గ్రామాల్లో ఓటు అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు ఎస్.ఐ. విజయేందర్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల రోజు నుంచి పోలీసు శాఖ మండలం లోని ప్రతీ గ్రామం లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , ఈ ప్రక్రియ ఎన్నికల వరకు సాగుతుందని తెలిపారు, ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం వాహన తనిఖీల్లో భాగంగా దుబ్బపల్లి రాజీవ్ రహదారి పై, కాల్వ శ్రీ రాంపుర్ , గట్టేపల్లి,నీరుకుళ్ళ గ్రామ రహదారుల పై నిరంతర వాహనాల తనిఖీ కొనసాగుతుంది. సుల్తానాబాద్ పట్టణం లో కూడ నిరంతరంగా వాహనాల తనిఖీ నిర్వ హిస్తున్నట్లు వివరించారు. కాగా ఆర్భాటాలు లేకుండా టు' ద' పాయింట్ అన్నట్లుగా ప్రజల తో నేరుగా పోలీసులు మమేకం అవ్వడాన్నిప్రజలు కూడా బాగానే కనెక్ట్ అవుతున్నారు.పోలీసులంటే భయ' భావన నుంచి స్నేహ' భావనా వైపు మరల్చడం లో ఈ అవగాహన సదస్సులు వారధి లా ఉపయోగ పడుతున్నాయి. ఓటు అవగాహన కార్యక్రమాల తో ప్రజలను చైతన్య వంతులుగా, మార్చడం లో పోలీసులు ప్రజల మన్నలు పొందుతున్నారని చెప్పవచ్చు.




ఇంకా ఎన్నికలకు 10 రోజుల సమయం ఉండడటం తో ప్రచారాలు వేగవంతం అవ్వడం, పోలీసు అధికారులు కూడా అప్రమత్తంగా ఉన్నారని, ప్రజలు ప్రభుత్వ సువిధ, విజిల్, ఆప్ ల ద్వారా పోలీసు లను చేరుకోవచ్చుని, ఏ సమస్య నైనా వెంఠనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.ఐ. విజయేందర్ తెలిపారు. పటిష్ట చర్యలతో ఇంత వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ జాగ్రత్తలు తీసుకుంటున్న పోలీసులను పట్టణ వాసులు అభినందిస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 19/ అక్షరం న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 9వ, 33వ డివిజన్, 44వ డివిజన్ మహావీర్ యూత్, ప్రజలు సుమారుగా 100 మంది 11 వ డివిజన్ కు చెందిన 150 మంది రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ సైనికులు బిఆర్ఎస్ మేనిఫెస్టో ను క్షేత్రస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ జనగామ కవితా సరోజిని, నాయకుడు తోకల రమేష్, వడ్డేపల్లి శంకర ఐ సత్యం, కౌటం బాబు, జక్కుల తిరుపతి, బయ్యపు ప్రభంజన్ రెడ్డి, కోడి రామకృష్ణ, మోహిద్ సన్నీ, నీరటీ శ్రీనివాస్, సింహాచలం రత్నాకర్ దాసరి ఎల్లయ్య , ఉప్పులేటి తిరుపతి, జడ్సన్ రాజ్, దాసరిశ్రీనివాస్,రామిళ్ల రాజ్ కుమార్, వడ్డేపల్లి క్రాంతి,సాతూరిశ్రీనివాస్, శ్రీహరి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





# రామగుండంలో బీ.ఆర్.ఎస్ నాయకుల పాదయాత్ర

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 19/ అక్షరం న్యూస్:** కేసీఆర్ హ్యాట్రిక్ సిఎం కావాలనీ రామగుండంనియోజకవర్గంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కల్వల సాగర్, రాచర్ల నవీన్ కుమార్,ప్రేమ్ కుమార్, మెగుసాల సందీప్ రెడ్డి లు వెములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్రను చెపట్టారు. ఈ కార్యక్రమాన్ని రామగుండం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రామగుండంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ మూడవ సారి సీఎంగా విజయం సాధించడం ఖాయమన్నారు. రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ని గెలిపించేందుకు ప్రజలందరు సిద్దంగా ఉన్నరన్నారు. రాష్ట్రం లో బీ.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తారని ఆయన అన్నారు. అధే విధంగా ఎమ్మెల్యే చందర్ విజయం సాధించాలనీ ఎన్టీపీసీ చిలకయ్య



గుడి దగ్గర నుండి రాముని గుండాల వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, గోపు అయులయ్య యాదవ్ నడిపెల్లి మురళీధర్ రావు పర్లపల్లి రవి బెంధే నాగభూషణం గౌడ్ మైస రాజేష్ దొమ్మేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప పథకాలు అమలు చేస్తున్న మహా నాయకునికి అండగా ఉండాలి





**-తెలంగాణ కోసం 45 రోజులు జైల్లో ఉన్నాను.**
**-ప్రజల యోగక్షేమాలు పట్టనోళ్లు కాంగ్రెస్,బిజెపిలు**
**-తెలంగాణ ప్రజలను నట్టేట ముంచింది కాంగ్రెస్సే.**
**-అన్ని వర్గాల సంక్షేమానికి కెసిఆర్ పథకాలు.**
**-కాంగ్రెస్ నాయకుడు ఎన్నికల టూరిస్ట్.**
**-అన్ని వర్గాల ప్రజలకు,కరోనా బాధితులకు అండగా నిలిచాను.**
**-రామగుండం ఎమ్మెల్యే,బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 19/అక్షరం న్యూస్:** తెలంగాణ కోసం పోరాటం చేసిన మహా నాయకుడు కేసీఆర్ సారధ్యంలోనే తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా వర్ధిల్లాబోతుందని రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్ అన్నారు.ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ మహిళలు ఎమ్మెల్యే చందర్ కి మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం కోసం పోరాటం చేసిన సీఎం కేసీఆర్ గారు.. ప్రజా సంక్షేమం కోసం ఆరాటపడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ గొప్ప నాయకునిగా చరిత్రలో నిలిచారని అన్నారు. 55యేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంక్షేమాన్ని చూడలేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ పాలనతోనే తెలంగాణ ప్రజలు నడిరోడ్డు మీద పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో రూ.200 పెన్షన్ ఉండేదని బిఆర్ఎస్ హయాంలో రూ.2వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.పదేళ్ల కాలంలోనే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన అన్నారు.నిరుపేద యువతులకు పెళ్ళికానుక, క్రిస్టియన్,ముస్లిం సోదరులకు పండుగ కానుక, రైతులకు రైతుబంధు రైతు బీమా,ప్రతి సామాజికవర్గం అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు.కాంగ్రెస్ హయాంలో 9 గంటల కరెంట్ ఉండేదని కెసిఆర్ సారథ్యంలో 24గంటల నాణ్యమైన కరెంటు సరఫరా అవుతుందని అన్నారు.కాంగ్రెస్ నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వస్తూ దొంగ మొక్కులు మొక్కుతూ దొంగ మాటలు చెబుతున్నారని ఆయన అన్నారు.ఎన్నికలు ముగిశాక సంపాదన కోసం స్థానిక ప్రజానిక యోగ క్షేమాలను మరిచి పట్టణాలకు వెళ్లి సంపాదిస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా సుమారుగా 45 రోజులపాటు జైలు జీవితం గడిపానని ఆయన తెలిపారు.గత ఎన్నికల్లో ఉద్యమకారునిగా నన్ను గుర్తించి నాకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని ఇందుకు గాను జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండం ప్రజానీక సంక్షేమం కోసం ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని ఆయన అన్నారు. కరోనా సమయంలో కరోనా బాధితులకు భోజన సౌకర్యాలను కల్పిస్తూ వారికి అండగా నిలిచానని అన్నారు.కాగా,సీఎం కేసీఆర్ మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రారంభించారని, ప్రతి మంగళవారం రామగుండం లోని ఆడపడుచు లందరూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేసుకుని,ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు.శరీరంలో చిన్న కలత వచ్చిన నిర్లక్ష్యం చేయకుండా తగిన వైద్యచికిత్స చేయించుకోవాలని అన్నారు.ప్రతి మహిళ బాగుంటేనే ఇంటిల్లిపాది బాగుంటారని ఆయన అన్నారు.రామగుండం నియోజకవర్గంను అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే అన్నారు.స్థానిక యువత ఉపాధి కోసం ఇటీవల పరిశ్రమ శాఖ మంత్రి కేటీఆర్ చే రూ.30 కోట్ల తో ఐటీ పార్క్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్,బిజెపి నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మకూడదని, ప్రచారాలకు వస్తే వారిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి,కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ,ఓట్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కలువల శిరీష, నాయకులు సంజీవ్,అచ్చ వేణు,సత్యనారాయణ , మహంకాళి బాబు,తాండ్ర సర్వేష్,మహేష్,ప్రదీప్, ప్రభుదాస్,నరివెడ్డి వెంకటేష్ పటేల్,హనుమంతు మల్లయ్య,సత్యనారాయణ,రంజాన్,ఇస్తారి,అంజయ్య,





గట్టయ్య,ఉప్పులేటి పర్వతాలు,మల్లేశం,మహేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్‌లో చేరిన కొండకుడెం సర్పంచ్ దొంతేబోయన శ్రీనివాసరావు







**- కండవ కప్పి పార్టీ లోకి ఆహ్వానించినా మదన్ లాల్..**

**ఖమ్మం/ వైరా నవంబర్ 19 (అక్షరంన్యూస్):**వైరా మండలం కొండకుడెం గ్రామా సర్పంచ్ దోంతేబోయన శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో ఆదివారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో వైరాలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ సర్పంచ్ దోంతేబోయన శ్రీనివాసరావు కు పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి ,మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,మాదినేని రామనారాయణ,జడ్పీ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్, కౌన్సిలర్ మాదినేని సునీత,మాజీ వైస్ ఎంపీపి తన్నీరు జ్యోతి,కొత్తా వెంకటేశ్వరరావు ,సొసైటీ డైరెక్టర్ దోంతేబోయన వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్,మరికంటి శివ,ఏదునూరి శ్రీనివాస్ రావు, లగడపాటి ప్రభాకర్ రావు, మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యులు బిబా, అప్పాం సురేష్, వనమా చిన్ని,మెరంపుడి ప్రసాద్, కారూకొండ బోస్,పణీతి సురేష్,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, అదురి ప్రేమ్ కుమార్,గుజ్జర్లపుడి దేవ రాజు, నల్లబోలు వెంకటరెడ్డి,తన్నీరు కిషోర్, నందిగామ మణోహర్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, యంద్రతి గోపాలరావు,మాతంగి వెంకటేశ్వరరావు, విలసాగరం నరేష్,,పెరుగు ప్రసాద్, సింగవరపు నరేష్, మాచర్ల శంకర్, మాడూపల్లి క్రిష్ణా,నల్లగొండ నాని, సోమవారం వల్లేపు రాము, పూర్ణకంటి రామా లక్ష్మణ్ లు, పణీతి శాంతయ్య, గుడ్డికొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం కూతురు కోరుకంటి ఉజ్వల గడపగడపకు ప్రచారం



**- రామగుండం ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ను గెలిపించాలని ఆయన కూతురి ప్రచారం.**

**- 41 డివిజన్ గాంధీనగర్ లో బిఆర్ఎస్ గడపగడప ప్రచారం నిర్వహించిన కోరుకంటి ఉజ్వల.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 19/అక్షరం న్యూస్:** తన తండ్రి రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కోరు కంటి చందర్ ను గెలిపించాలని ఆయన కూతురు కోరుకంటి ఉజ్వల ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41 డివిజన్ గాంధీనగర్ లో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి తన తండ్రి కోరుకంటి చందర్ ను గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు తస్లీమా భాను, కార్పొరేటర్ గాదం విజయ నందు ఆధ్వర్యంలో కోరు కంటి ఉజ్వల,పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ కూతురు కోరికంటి ఉజ్వల గడపగడపకు తిరుగుతూ కెసిఆర్ మేనిఫెస్టో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈనెల 30వ తేదీన కారు గుర్తుపై ఓటు వేసి కోరుకంటి చందర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నైమా,బిల్కీస్,ఫర్జానా,సాజిదా,షబానా, రిజ్వానా,సానియా,హీన,నేహా,అజ్మత్,తాజ్ రిజ్వానా, హబీబా,నస్రిన్,ముంతాజ్,మేరాజ్,షాహిన్,లాస్య, ఫరీదా,మెహబి,ముంతాజ్,సోనీ,ఆశ తదితరులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.





# బిజెపి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ గడపగడపకు బిజెపి ప్రచారం..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 19 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో జనసేన బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడ మండలంలో రంగం బంజర మల్సూర్ తండా పాయపూరు నూతనకల్ గ్రామాలలో జనసేన భాజాప నాయకులు కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు నియోజకవర్గ కన్వీనర్ భాస్కరిని వీరంరాజు పాల్గొన్న ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ కమలం గుర్తుపై ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించడం జరిగినదిఈ సందర్భంగా ఓటర్లకు సత్తుపల్లి నియోజకవర్గంలో భాజాప గెలవటం ఖాయమని రాష్ట్రవ్యాప్తంగా భాజాపాకు అనూహ్య మైనటువంటి స్పందన వస్తుందని రాబోయే అసెంబ్లీలో తెలంగాణ గడ్డపై బిజెపి జండా ఎగురవేయడం ఖాయమని భాజాపా అధికారంలోకి



వస్తేరాష్ట్రములోని సకల జనులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆ విధమైనటువంటి (సకలజనుల సౌభాగ్య మన మోడీ గారంటీ )పేరుతో పార్టీ మేనిఫెస్టోని విడుదల చేయుట జరిగింది అని తెలిపారు.రైతులకు మద్దతు ధర వరికి 3100 మరియు నిరుద్యోగ యువతకు జాబ్ కేలండర్ కేలండర్ మహిళలకు డ్వాక్రా వడ్డీ ఒక శాతముతో పది లక్షల వరకు రుణాలు మహిళలకు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇండ్లు లేని పేదలందరకు గృహాలు నిర్మిస్తామని వయోవృద్ధులకు కాశి అయోధ్య క్షేత్రాల దర్శనాన్ని కల్పిస్తామని ఉమ్మడి పౌరస్మృతి అమ్ములకు అవసరమైన రోడ్ మ్యాప్ కోసం కమిటీ అమలు చేస్తామని అర్హులైన వారందరకు రేషన్ కార్డు ఇస్తామని ప్రచారంలో ప్రజలకు వివరిస్తూప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య, వేంసూరు మండల అధ్యక్షులు పరసా రాంబాబు జనసేన మండల అధ్యక్షులు దినేష్, భాజాపా మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్ యువమోర్చా మండల అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, నాయకులు వెంకటరామయ్య, పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ ద్వారానే సకల వర్గాలకు న్యాయం













- రామగుండంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలి.
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 19 /అక్షరం న్యూస్:**

దేశానికే ఆదర్శంగా సిఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు నిలుస్తున్నయని బీ.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ది చేకూరేలా ఉందని రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని రామగుం డం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.అదివారం సాయంత్రం గోదావరిఖని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరుకంటి సమక్షంలో నాయకులు బోల్లేనా శ్రీధర్,మేకల శంకర్, ఇస్లాయుల్,బక్కులు,ప్రణయ్, వంశీ,సదానందం, మెహల్ పహాడ్ గ్రామానికి చెందిన తాటికొండ పద్మలత సిద్దలక్ష్మి,చిలుక సౌజన్య,రాజేశ్వరి,అనూష, రాజ్యలక్ష్మి, రమాదేవి, నజీమా,నాగలక్ష్మి తో పాటు 200 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.




ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల కు ఆకర్షితులై ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.మన బతుకులు బీఆర్ఎస్ పార్టీతోనే మారుతాయని తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి కి వివరించాలని బీ.ఆర్.ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు తెలిపి ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాదాసు రామ మూర్తి,జహిద్ పాషా,గంద్ర దామ్డెదర్ రావు,పోలాడి శ్రీనివాస్ రావు,తానిపర్తి గోపాల్ రావు,సింహచలం రత్నాకర్,సమ్ము నాయక్,పిల్లి రమేష్,చిలుక శంకర్, నరసింహరావు,రమ్య,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మీ వాణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ లలిత శ్రీ



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 19/అక్షరం న్యూస్:** గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన గైనకాలజిస్ట్ మగువ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మి వాణి జన్మదిన సందర్భంగా ఆదివారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ సిరి బ్యూటీ క్లినిక్ అధినేత లలితా శ్రీ ఫౌండేషన్ ఫౌండర్ లలిత శ్రీ డాక్టర్ లక్ష్మి వాణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.మగువ అధ్యక్షురాలిగా ఎన్నో సేవలందిస్తూ గైనకాలజిస్ట్ గా శ్రీ వైద్య నిపుణురాలుగా ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహించి సేవలందించి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న డాక్టర్ లక్ష్మి వాణి ని అభినందిస్తూ మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆమె అభినందనలు తెలియజేస్తూ కోరారు.

## ఎంపీ వద్దిరాజు మంత్రి కేటీఆర్‌కు స్వాగతం..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 19 (అక్షరంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఇల్లందులో ఘన స్వాగతం పలికారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు ఆదివారం విచ్చేసిన మంత్రి కేటీఆర్ కు ఇల్లందు 24 %జుఅఎశ్రీవజవ% హెలిప్యాడు వద్ద ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం చెప్పారు.ఆ తర్వాత కేటీఆర్, రవిచంద్ర, స్థానిక ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్ తదితర ప్రముఖులు వేలాదిమంది గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు వెంట రాగా టాప్ లేని వాహనంపై నిలబడి ఊరేగింపుగా జగదాంబ సెంటర్ చేరుకున్నారు.ఈ సందర్భంగా టపాకాయలు, డప్పువాయిద్యాలు, కోలాటం,లంబాడీ,కోయ నృత్యాలు,చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాలు,నినాదాలతో ఇల్లందు పట్టణం దద్దరిల్లింది.కేటీఆర్ జగదాంబ సెంటర్ లో అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి అనర్గళంగా ప్రసంగించి అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు అందుకున్నారు.



## దాచాపురంలో రక్త దానం శిబిరం విజయవంతం.




**ఖమ్మం/ వైరా నవంబర్ 19 (అక్షరంన్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మండలం దాచాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని 20 మంది యువకులు స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ప్రజలు విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, అనూష, ఆనంద్, మదుపల్లి వెంకట్, మదుపల్లి వేణు, వేమిరెడ్డి బాలకోటారెడ్డి, మాగంటి సునీల్, శీలం చిన్నూ రెడ్డి, గరిడేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## దివ్యాంగులకు ట్రై సైకిల్ వితరణ..



**ఖమ్మం/ వైరా నవంబర్ 19 (అక్షరంన్యూస్):** దివ్యాంగులకు అవసరాలు తీర్చడంలో , వారి యొక్క ఆర్థిక పరిస్థితిని గమనించి తమ వంతు కృషి చేస్తామని లైన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వివిధ రకాలైన సేవలు అందించడం జరిగిందని భవిష్యత్తులో కూడా దానిని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. మిట్టపల్లి నాగేశ్వరరావు అనురాధ ( దేవి జువెలరీ) పెళ్లిరోజును పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జంకలగూడెం కు చెందిన మాట్లాడలేనటువంటి, నరాలు బలహీనతతో నడవలేక రోడ్లపై పాకుతున్న దివ్యాంగుడైన ఎస్ కె . కమల్ కు ట్రై సైకిల్ అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, అనురాధ కార్యదర్శి అబ్బూరి రమేష్ ,చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, కట్ల సురేష్,వైరా మండల ఐ.ఈ.డి ఉపాధ్యాయులు రవికుమార్, నవీన్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు నూతన దంపతులకు ఆశీస్సులు..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 19 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య-లలిత దంపతుల కనిష్ఠ పుత్రిక చరిత పెళ్లి కృష్ణా జిల్లా నందిగామ మండలం తమిరిశకు చెందిన మాడపాటి సోమయ్య-నాగమణిల ప్రథమ కుమారుడు శ్రీకాంత్ తో ఘనంగా జరిగింది.ఖమ్మం వైరా రోడ్డు శ్రీశ్రీ సర్కిల్ వద్ద వాసిరెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం జరిగింది.ఈ పెళ్లికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ, విప్ప అనురుథ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ నమ్మితే మన బతుకులు బుగ్గిపాలు..



- తెలంగాణ కు మంచి చేసింది సిఎం కేసీఆర్.
- మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్.
- నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ప్రారంభింపజేశా..
- ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.
- ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం పోతనకాలనీ బిడ్జి నిర్మాణం చేయుంచా.
- ఎన్నికల్లో ఆదరించండి కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 19/ అక్షరం న్యూస్:** కాంగ్రెస్ నమ్మితే మన బతుకులు బుగ్గిపాలు... 55 ఎళ్లు కాంగ్రెస్ అధికారం ఇస్తే మన జీవితాలను రోడ్డుపై పడేసీ మనకు కష్టాలు మిగిల్చింది. మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ ని ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. అదివారం 8 కాలనీ లో 15,16,17,18,19 డివిజన్ లో ప్రజా అంకిత ఆశీర్వాద యాత్ర లో భాగంగా ఎమ్మెల్యే రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తో పాటు ఎన్నికలు ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు పాల్గొన్నారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచానని అన్నారు. జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్ల తో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పెద కుటుంభాలకు అందుబాటు లోకి తెచ్చామన్నారు. నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలని నా కుటుంబంలో జరిగిన విధంగా మరే కుటుంభంలో జరుగవద్దన్నారు. 6నెలల కోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు. రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు. తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోలో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం, ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన, తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ. 400 రూపాయలకే సిలిండర్ ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పోరేటర్లు తాళ్ల అమృతమ్మ రాజయ్య సాగంటి శంకర్ మందల కిషన్ రెడ్డి బాదే అంజలి బీ.ఆర్.ఎస్ నాయకులు అయులి శ్రీనివాస్ మేడి సదయ్య గౌస్ పాషా కొంద్ర స్టాలిన్ గౌడ్ దాసరి శ్రీనివాస్ కుమార్ నాయక్ గుడెల్లి రాంచెందర్ విజయ చంద్రశేఖర్ ఎరోల్ల గోపాలరావు గుంపుల ఓదేలు యాదవ్ నీరటి శ్రీనివాస్ పర్కాల ప్రశాంత్ గౌడ్ పులి రాకేశ్ సారయ్య నాయక్ ముద్దసాని సంధ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# బుల్లెట్ లాంటి పుట్ట మధును గెలిపించండి



**-ఆడబిడ్డ కాన్పు కష్టాలు తీర్చని చరిత్ర కాంగ్రెస్‌దే...**
**-మంథనికి వెయ్యి కోట్లుఇశా% సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్నట్లే**
**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**
**-ఐదేళ్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యే హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని**
**-పుట్ట మధూకర్, ఎమ్మెల్యే అభ్యర్థి**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 19 అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న పుట్ట మధు గెలిస్తే నియోజకవర్గానికి రూ.1000 కోట్లు ఇస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించినందున నియోజకవర్గాన్ని కేసీఆర్ దత్తత తీసుకున్నట్లేనని అందుకే బుల్లెట్ లాంటి పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.. రామగిరి మండలం సేంటినరీ కాలనీలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆమె పాల్గొని మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పింఛన్లు పెరగనున్నాయని, రైతు బీమా తరహాలో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ రూ. 5 లక్షల బీమా అందనుంని తెలిపారు.అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 15 లక్షలకు పెంచనుందని తెలిపారు. మంథని నియోజకవర్గాన్ని పుట్ట మధు బుల్లెట్ వేగంతో అభివృద్ధి చేయడం వల్ల ఆయనకు బుల్లెట్ మధుగా పేరు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాటి కరెంటు పరిస్థితులను ఇప్పటి పరిస్థితులను బేరిజు వేసుకోవాలని ఆమె కోరారు. పుట్ట మధును గెలిపించుకుంటే కేసీఆర్ మరోసారి సీఎం అవుతారని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని కవిత వెల్లడించారు..గిరిజన గ్రామాల్లోని అడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చని చరిత్ర కాంగ్రెస్‌దేనని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదూకర్ విమర్శించారు. మహదేవ్‌పూర్ మండలంలోని పెద్దంపేట వాగు ఉప్పొంగితే రాకపోకలు నిలిచిపోయి బాహ్యప్రపంచానికే దూరం ఉండేవాళ్లని తెలిపారు. ఒకప్పుడు ఆడబిడ్డ కాన్పుకోసం వాగు వద్దకు వచ్చి ప్రసవిస్తే బిడ్డ పేగును బండరాళ్లతో కొట్టి తెంచిన దురదృష్ట సంఘటనలు ఉన్నాయని, అలాంటి పరిస్థితుల నుంచి ఈనాడు రవాణా సౌకర్యం మెరుగుపర్చి ఆడబిడ్డకు కాన్పు కష్టాలు లేకుండా చేశామన్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణ వ్యవస్థను పెంపొందించేలా రోడ్లు, బ్రిడ్జిలను బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పూర్తయ్యాయని, అంతేకాకుండా కాటారం, మహదేవ్‌పూర్ మండల కేంద్రాల్లోని ఆస్పత్రులను బాగు చేసి సకల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. నాలుగేండ్ల కాలంలో అనేక సేవలు, అబివృద్ధి పనులు చేస్తే మాయమాటలతో అన్నం పెట్టేవాన్ని వెళ్లగొట్టించి సున్నం పెట్టిన చరిత్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిదన్నారు.ఎమ్మెల్యేగా గెలిచి ఐదేండ్లలో ఏమీ చేయకుండా హైదరాబాద్‌లోనే ఉంటూ జీతం తీసుకున్నాడని ఆయన ఎద్దేవా చేశారు.అన్నం పెట్టి చదువులు చెప్పించి పెండ్లిళ్లు చేసిన తనను దూరం చేసిన వాళ్లు ఐదేండ్లలో ఏమీ చేయలేని, ఓ ఆడబిడ్డ పెండ్లికి పుస్తే మట్టేలు, ఓ పేద విద్యార్థికి పెన్ను పేపరో కొనివ్వని దుస్తితి కాంగ్రెస్ పాలకులదన్నారు. అయితే ఈనాడు ఎన్నికలు వచ్చాయని ప్రలోభపెట్టేందుకు గడియారాలు తీసుకువచ్చారని, ఆ గడియారాలు మనకు అన్నం పెడుతాయా అని ఆలోచన చేయాలన్నారు. నిన్న గడియారాలు తీసుకువచ్చినోళ్లు రేపు చీరలు, ఎల్లుండి పైసలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. ఐదేండ్ల క్రితం నాయకులుగా మనం ఎన్నుకున్నోళ్లను కోట్లు పెట్టి కొనుక్కుంటున్నారని, మా వద్ద పైసలు లేవని చెబుతూనే కోట్లు ఎట్లా పెడుతున్నారని, నాయకులను కొనుగోలు చేసే నాయకులు ఆ పైసల్లో కొంతైనా మనకు ఏనాడైనా సాయం చేయాలని చూసిండ్లా అని ఆయనప్రశ్నించారు.మళ్లీ అబద్దాలు చెప్పి సమాజాన్ని పక్కకు పెట్టి గెలువాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి మీ కళ్ల ముందే కన్పిస్తుందని, సంక్షేమ పథకాల ఫలాలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పోడు భూములకు పూర్తి హక్కులు పొందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహదేవ్‌పూర్‌లో ఐటీడీఏ ఊసు ఎత్తక పోవడం శోచనీయమన్నారు. ఈ ప్రాంతం, ఈ ప్రాంత ప్రజలపై పట్టింపులేదు కనుకనే అభివృద్ధి, ప్రజల అవసరాల గురించి ఆలోచన చేయడంలేదని అన్నారు. ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్నానని, మహదేవ్‌పూర్‌లో గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరడం జరిగిందని, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయడంలో కవితక్క సహకారం అందించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వ పథకాలతో అనేక సేవలు అందిస్తానని, ముఖ్యంగా గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు మంజూరీ చేయించి మూడులక్షలతో పాటు తాను కొంత సాయం చేసి దగ్గరుండి ఇంటి నిర్మాణాలు చేయిస్తానని హామీ ఇచ్చారు. పథకాలు సేవలు ముందుకు సాగాలంటే మీ ఆశీర్వాదం ఉండాలని, ఆదరించి అవకాశం కల్పిస్తే ఐదేండ్లు మీ సేవకుడి పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, టీబీజీకేఎస్ అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, టిఆర్ఎస్ మండలఅధ్యక్షులు సుంకేష్ రవీందర్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, అధిక సంఖ్యలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలే సీపీఐ(ఎం) ఎన్నికల ఎజెండా..

- రాజ్యాంగేతర శక్తిగా బీజేపీ ..
- ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు..
- ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బీజేపీ ఓటమే ధ్యేయం.
- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయ్ రాఘవన్




**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 19 (అక్షరంన్యూస్):** ప్రజా సమస్యల ఏజెండాగా సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుందని అ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంపీ విజయ్ రాఘవన్ అన్నారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు నిర్వహించే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఓటమే ధ్యేయంగా తమ పార్టీ ముందుకెళ్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ బీజేపీ రాజ్యాంగేతరశక్తిగా మారిందన్నారు. ఖమ్మంలోని సుందరయ్య భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవన్ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీని ఓడించే ప్రజాస్వామ్య శక్రులకు మద్దతు ఇస్తూనే తాము బలంగా ఉన్న 19 స్థానాల్లో పోటీలో ఉన్నామన్నారు. సీపీఐకి ఒక్క సీటులో మద్దతు ఉందన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువలను విడనాడి బీజేపీ రాజ్యాంగేతర శక్తిగా మారిందన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బీజేపీ పాలనలో దళితులు, కార్మికులు, కర్షకులపై భారాలు అధికమయ్యాయని, ప్రతి ఒక వర్గం సంకాస్థితిని ఎదుర్కొంటోందన్నారు. విద్యా వైద్యం ప్రైవేటుకు ధారాదత్తం అయ్యాయని తెలిపారు. కానీ కేరళలో ఈ రెండూ ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయన్నారు.

### ప్రత్యామ్నాయ విధానం కావాలి: బి. వెంకట్

ప్రత్యామ్నాయ విధానం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ తెలిపారు. కమ్యూనిస్టులు పోటీ చేస్తున్న 20 స్థానాల్లో బీఆర్ఎస్ కాంగ్రెస్ లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు అఖిలభారత స్థాయిలో ప్రభావితం చేస్తాయని అన్నారు. తెలంగాణలో 17% గా ఉన్న దళితుల్లో 60 శాతం మందికి భూమిలేదన్నారు. మౌలిక సమస్యలపై గ్యారెంటీ లేదన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పట్టడం లేదన్నారు. బీజేపీ బీసీ ముఖ్యమంత్రి అంటుందే తప్ప బీసీల సమస్యలపై ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ముస్లిం ఓట్ల కోసం ఆరాటం తప్ప అంతర్జాతీయంగా ముస్లింలపై దాడులు జరుగుతున్నా కమ్యూనిస్టులు తప్ప ఏ పార్టీ స్పందించడం లేదన్నారు. ఖమ్మంలో కమ్యూనిస్టులను ఆదరించాల్సిందిగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎం. సాయిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేశ్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వై.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలని ఆశీర్వదించిన ప్రొఫెసర్ హరి గోపాల్



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 19 (అక్షరంన్యూస్):** ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాని ఎండగడుతూ తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జి.హరి గోపాల్ రాష్ట్ర పర్యటనలో భాగంగా నేడు ఖమ్మంలో మేధావుల అవగాహన సదస్సుకు వచ్చిన సందర్భంగా.. ఆదివారం ఖమ్మం పట్టణంలోని లెనిన్ నగర్ లో టిపి జెఏసి ఖమ్మం జిల్లా కన్వీనర్ టి. వేణు నివాసంలో. ప్రొఫెసర్ హరగోపాల్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన తుమ్మల నాగేశ్వరరావు నియంత కెసిఆర్ ను విభేదించి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖమ్మం లో పోటీ చేస్తున్న. తుమ్మల ని అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.